రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

మార్చి 10, 2014

# పుణ్యము పాపముని కలిసినప్పుడు.

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

గడచిన ఇరవై నాలుగు గంటలు 2014 సార్వత్రిక ఎన్నికలకు సంభందించి చాల ఆశక్తికరముగా సాగినది. బీజేపి పటిష్టమవడం అలానే కొనసాగుతున్నది. గోర్ఖ జనముక్తి మోర్చా డార్జీలింగ్ మరియు కొన్ని ఉత్తర బెంగాల్ స్థానాలలో బీజేపికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించింది. కాబట్టి బెంగాల్ లో కొన్ని స్థానాలు గెలిచేందుకు అవకాశాలు పెరిగాయి. అలాగే అసోం గణ పరిషత్తు గతంలో అధ్యక్షులుగా వ్యవహరించిన చందర్ మోహన్ పట్వారి నాయకత్వంలోని విభాగాలు బీజేపితో కలిచేందుకు తయారైనాయి. అస్సాంలోని చాల లోక్ సభ స్థానాలలో బీజేపి ఒక ముఖ్యమైన పోటిదారుగా ఉంతుందన్న అంచనాలు చాల ఉన్నాయి. ఏజీపీ లో ఉన్న ముఖ్య నేతలు అందరు బీజేపిలో చేరుతున్నందువలన అస్సాంలో బీజేపి మరింత పటిష్టం అయ్యే అవకాశం ఉన్నది, ఎందుకంటే అస్సాంలో కాంగ్రెస్ కు వ్యతిరేకముగా ఉన్న ఒకే ఒక్క పార్టీ బీజేపి.

వేరే పార్టీలను వదిలి బీజేపితో జతకట్టే వ్యక్తులే వలెనే కాకుండా రాబోయే కొన్ని రోజులు బీజేపి మరియు ఎన్.డి.ఎ. లకు దక్షిణ రాష్ట్రాలైన కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ మరియు తమిళ్ నాడులలో ప్రస్తుత పరిస్థితులను పటిష్టం చేసుకునేందుకు ఎంతో ముఖ్యమైనవి. ఈ కొత్త సంఘటనలు వలన బీజేపి అంత బలముగా లేని మన దేశపు తూర్పు మరియు దక్షిణ భాగాలలో పటిష్టం అయ్యేందుకు దోహద పడుతాయి.

దానితోపాటే కాంగ్రెస్ మరియు అం ఆద్మీ పార్టీ (ఆప్) లలో కొత్త సంఘటనలు చోటుచేసుకోన్నాయి. మధ్య ప్రదేశ్ లో ఉన్న భింద్ కాంగ్రెస్ అభ్యర్థి తన పార్టీ అభ్యర్థిత్వాన్ని త్రోసిపుచ్చినారు. ఆయిన బీజేపిలో చేరుటకు సిద్ధపడ్డారు. ఆప్ కు చండీగర్ లో గట్టిమద్దతు ఉన్నట్టు అనుకొన్నారు. అయితే దాని అభ్యర్థి పార్టీ అభ్యర్థిత్వాన్ని తిప్పి ఇచ్చేసేందుకు నిర్ణయించారు. తనకు ఎన్నికలలో సంస్థాగత మద్దతు దొరకదుఅని మరియు వారి కార్యకర్తలు అందరు చిన్నాభిన్నమై ఉన్నారని ఆమె అభిప్రాయము. మాములుగా గెలిచే పార్టీ చుట్టూనే మనుషులు చేరుతారు. ఓడిపోయే పార్టీతో ఉండే వారి సంఖ్య ఎప్పుడూ తక్కువే. కానీ తమ అభ్యర్థులను పార్టీ అధికారికముగా ప్రకటించిన తరువాత అభ్యర్థిత్వాన్ని నిరాకరించడం అన్నది ఊహించని పరిణామమే. అసలు గెలిచే ప్రసక్తే లేదు అని తెలిసినప్పుడే ఇలాంటివి జరుగుతాయి.

మీడియాతో ఆం ఆద్మీ పార్టీతో ఉన్న ఎనలేని ప్రేమ తరిగిపోయింది. ఇప్పుడు ఆ పార్టీ యొక్క కార్యకలాపాలను ప్రచారము చేస్తున్నప్పటికీ, ఇతర పార్టీలతోపాటు ఈ పార్టీని కూడా నిశితంగా పరీక్ష చేస్తున్నది. అసలైన ప్రత్యర్థి కాంగ్రెస్ అయినప్పటికీ,

ఆప్ కి మీడియా యొక్క విస్తృత ప్రచారము వలన ఈ పార్టీ టివి పరంగా బీజేపికి ప్రధాన ప్రత్యర్థిగా పరిణమించింది. యూట్యూబుపై ఒక కుతూహలమైన ఒక వీడియో పెట్టారు. దానిలో ఆప్ యొక్క ప్రెసిడెంట్ ఒక ప్రముక న్యూస్ ఛానల్ యొక్క యాంకర్తో తన ఇంటర్వ్యూ పూర్తీ అయిన తరువాత కూడా సంభాషిస్తున్నట్టు ఉన్నది. ఆ ఇంటర్వ్యూ లో ఏ వాటిల్ని మరియు ఏవి అయితే ఆప్ నాయకుడికి మధ్య తరగతి ప్రజల నుంచి మద్దతు లభించుతున్నదో అటువంటి వాటిలనే ప్రసారము చేస్తారు. ఇటువంటి సౌకర్యం మాకు ఎప్పుడూ లభించలేదు. ఇటువంటి ఇంటర్వ్యూ ద్వార వాళ్ళ పరపతిని పెచుకోవటమే ఆప్ యొక్క యుక్తి. దీనిని బట్టి ఆ పార్టీ మరియు వారి నాయకుడు నటిస్తున్నారు అని అర్థం అవుతున్నది. వాళ్ళు ఒక అబద్ధాన్ని ప్రచారం చేస్తున్నారు. కనిపించేదానికి మరియు నిజానికి చాలాతేడా ఉన్నది. పుణ్యము మరియు పాపము కలిసినప్పుడు మనము కుట్రను ఊహించలేము.

✲✲✲✲✲